గిరిజన ఆత్మీయ సమ్మేళనం రేపు

కార్పొరేషన్, జనవరి 31: చింతకుంట లోని ఎస్‌వీఆర్ గార్డెన్‌లో ఈనెల 2న బీఆర్ ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రూప్‌సింగ్ ఆధ్వర్యంలో గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు తెలి పారు. నగరంలోని మాజీ ఎంపీ వినోద్‌కు మార్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన గిరిజన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఆర్ మాట్లాడుతూ, గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఎంపీటీసీ తిరుపతి నాయక్, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకులు తిరుపతి నాయక్, రాజూ నాయక్ ఉన్నారు.

ఆపరేషన్ స్మైల్ సక్సెస్

కలెక్టరేట్, జనవరి 31: ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా జనవరిలో చేపట్టిన తనిఖీల్లో 19 మంది బాలకార్మికులను గుర్తించి, వారిని సమీప పాఠశాలల్లో చేర్పిం చారు. కాగా, నగరంలోని సీడబ్ల్యూసీ కార్యా లయంలో బుధవారం నిర్వహించిన ఆపరే షన్ స్మైల్ ముగింపు కార్యక్రమంలో సీడ బ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ, బాలల హక్కులు పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సభ్యులు రెండ్ల కళింగశేఖర్, విజయ్‌కుమార్, రాధా, అర్చనరెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి సత్కారం

తెలంగాణచౌక్, జనవరి 31: ఆర్టీసీ డిపో-1లో ఆగస్టు నెలలో ఉత్తమ సేవలం దించిన డ్రైవర్లు, కండక్టర్లకు ప్రగతి రథచక్రం బహుమతులను డిపో-1 మేనేజర్ మల్లేశం బుధవారం అందజేశారు. కార్యక్రమంలో డిపో సీఐ, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాక్షయింటు M/s.శ్రీనివాస వెల్డింగ్ వర్క్స్ దీని ప్రతినిధి యాట శ్రీనివాస్ S/o. దుర్గయ్య R/o. అల్లుసూర్ మం॥తిమ్మాపూర్, కరీంనగర్ జిల్లా గారు కరీంనగర్ టౌన్‌లోని కోతిరాంపూర్ ఏరియా, ఆటోనగర్‌లో సర్వేనెం.624 పార్ట్‌లో ప్లాట్ నెం. 139, విస్తీర్ణం 499.92 చ.గలను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లి॥ దీనికి ప్రాతినిధ్యం వహిస్తున్న జోనల్ మేనేజర్, కరీంనగర్ గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 564/2008 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంట్ యొక్క ఒరిజినల్ లీంకు డాక్యుమెంటు రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ ఆఫ్ ల్యాండ్ దస్తావేజు నెం.5615/2006 పోయినదని యాట శ్రీనివాస్ గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. మరియు ఇట్టి దస్తావేజు దొరికిన వారు పై చిరునామాలో గల వారికి అందజేయగలరు.
పై ప్లాటుకు హద్దులు: తూర్పు: సర్వీస్‌రోడ్, పడమర: ప్లాటు నెం.128, ఉత్తరం:ప్లాటు నెంబర్లు 140 A & 140 B, దక్షిణం: పార్ట్ ఆఫ్ ప్లాట్ నెం. 138

సం/- కస్తూరి ప్రకాష్, అడ్వకేట్
ఇ.నెం. 2-10-1292,జ్యోతినగర్,
కరీంనగర్ సెల్: 9985638238

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

CHANGE OF NAME

★Jupelly Chandana, W/o. Venkateshwar Rao, H.No.3-25, Peddur, Sircilla mandal, Rajanna Sircilla Dist, TS, have my name changed as PALTHINENI SINDHUJA W/O. VENKATESHWAR RAO.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- సర్పంచులకు ఆత్మీయ సత్కారం

కరీంనగర్ రూరల్, జనవరి 31: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాప్ర తినిధులు పని చేయాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సూచించారు. కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని సర్పంచులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్య లను ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబా టులో సమస్యల పరిష్కారానికి కృషి చేయా లని సూచించారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ నవీన్‌కుమార్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బుర్ర తిరు పతి గౌడ్, సాయిల వినయ్‌సాగర్, వెంగళ దాసు శ్రీనివాస్, ర్యాకం లక్ష్మి, గోలి రాజ్య లక్ష్మి, ఎల్కపల్లి స్వరూప, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కరీంనగర్‌రూరల్: సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, తదితరులు

ఈవెంట్ ఆర్గనైజర్లకు అండగా ఉంటాం

కమాన్‌చౌరస్తా, జనవరి 31: ఈవెంట్ ఆర్గనైజర్లకు అండగా ఉంటామని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. నగరం లోని వైశ్యభవన్‌లో బుధవారం అసోసియే షన్ ఆవిర్భావ, కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. సభ్యులంతా ఐక్యంగా ఉంటూ అసోసియే షన్ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనం తరం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా గోగుల ప్రసాద్, ప్రవీణ్ సల్వాజి, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గౌరవేని బాబు, అభినవ్ కొత్తకొండ, తిప్పబత్తిని రవి, కోశాధికారిగా తమ్మిశెట్టి సంతోష్, ప్రోగ్రాం కన్వీనర్‌గా చిలువేరి శ్రీకాంత్, సహాయ, సంయుక్త కార్యదర్శులుగా మిర్యాల ఆనంద్, జేపీ, ప్రచార కార్యదర్శిగా తుమ్మల మధు, పట్టణ కార్యదర్శిగా మిమిక్రీ మహేశ్, యాక్షన్ కమిటీ సభ్యులుగా రేణికుంట అజయ్, శ్రీను, సాయికంత, మధు, గౌరవ సలహాదా రులుగా సిద్ధి రమేశ్, యతిరాజు, నవీన్, సభ్యులుగా సునీత, శోభ, సాయిదీక్షిత్‌తో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు.

సర్పంచుల పదవీకాలన్ని పొడిగించాలి

- నియోజకవర్గ అభివృద్ధి కోసం ముందుంటా
- ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

దేశాయిపల్లిలో ప్రజాప్రతినిధులతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, జనవరి 31: గ్రామాల అభివృ ద్ధిని దృష్టిలో ఉంచుకొని సర్పంచుల పదవీకా లాన్ని పొడిగించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దేశాయిపల్లి గ్రామంలో బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీ ఆర్ జీపీల నిర్మాణం కోసం ప్రతి గ్రామానికీ రూ.20 లక్షలు మంజూరు చేశారని గుర్తు చేశారు. సర్పంచుల పదవీ కాలం ముగిసే సమయంలో వారిని గౌరవించాలనే ఉద్దేశం తోనే నూతన జీపీ భవనాలకు ప్రారంభోత్స వాలు చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజక వర్గంలోని 106 గ్రామపంచాయతీలు, రెండు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం తాను ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. సర్పంచుల పదవీకాలం కరోనా సమయం లోనే రెండేళ్లు గడిచిపోయిందని, వారు గ్రామాల అభివృద్ధికి కృషి చేయడానికి పదవీ కాలాన్ని పొడిగించాలని కోరారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకునే వారు బిల్లులు కట్టవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీ టీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ప్రభాకర్, సర్పంచ్ గాలేటి జ్యోతి-సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నల్ల తిరు పతిరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు సంపత్ రెడ్డి, దాగు అశోక్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

ఉద్యోగ ఖాళీలు బహిర్గతం చేయాలి: మాజీ ఎంపీ

కార్పొరేషన్, జనవరి 31: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన రెండు లక్షల ఉద్యోగా లకు సంబంధించి రాష్ట్రంలో ఏఏ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల వివరాలను విభాగాల వారీగా బహిర్గతం చేయాలని మాజీ ఎంపీ వినోద్‌కు మార్ డిమాండ్ చేశారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లా డారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు జీవీ రామకృష్ణారావు, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు, నాయ కులు రూప్‌సింగ్, నాగరాజు, సంపత్, మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ ఉచిత శిబిరం

విద్యానగర్, జనవరి 31: సంతాన లేమి సమస్యకు చికిత్స అందుబాటులో ఉందని రజిని సంతాన సాఫల్య కేంద్రం డాక్టర్ బంగారి రజినీప్రియదర్శిని తెలిపారు. నగరం లోని రెనే దవాఖానలో రజిని ఫెర్టిలిటీ సెంటర్, శ్రీలక్ష్మీమహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐవీఎఫ్ ఉచిత శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజినీప్రియదర్శిని మాట్లా డుతూ, ఈ శిబిరంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన పదిమందికి ఉచి తంగా ఐవీఎఫ్ చికిత్స చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దవాఖాన చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బీఎన్ రావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామ్‌కిరణ్, టీఎస్ఎంసీ సభ్యుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్, సీనియర్ వైద్యులు శేష శైలజ, రాధావిజయలక్ష్మి, ఝాన్సీ, సీని యర్ న్యాయవాది మాధవి, ఎస్ఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, ఎస్‌యూ ప్రొఫెసర్ డాక్టర్ సరసిజ, ఏవో అర వింద్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ బంగారి స్వామి-రజినీప్రియదర్శిని దంపతులు, తదితరులు

సర్పంచులకు ఘన వీడ్కోలు

తిమ్మాపూర్: రామకృష్ణకాలనీలో సర్పంచ్, ఉపసర్పంచ్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

తిమ్మాపూర్/హుజూరాబాద్ రూరల్/రామడుగు (చొప్పదండి), జనవరి 31: ఐదేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా మండల వ్యాప్తంగా సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గాలకు గ్రామస్తులు ఘన వీడ్కోలు పలికారు. నుస్తులాపూ ర్‌లో సర్పంచ్ రావుల రమేశ్, ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డికి గ్రామస్తులు జ్ఞాపిక అందజేసి, గ్రామాన్ని అభివృద్ధి పరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రామకృష్ణ కాలనీలో సర్పంచ్ మీసాల అంజయ్య, ఉపసర్పంచ్ గుజ్జుల ప్రణీత్‌రెడ్డి, పాలక వర్గ సభ్యులకు మహిళా సంఘాలు, గ్రామస్తులు శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. దళిత సంఘ నాయకులు సర్పంచ్ అంజయ్యకు జ్ఞాపిక అందజేశారు. అలాగే ఇందిరానగర్ సర్పంచ్ కాటిక వినోద, ఉపసర్పంచ్ అనురాధ, పాలకవర్గ సభ్యులకు ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు పలికారు. అలాగే తిమ్మాపూర్ సర్పంచ్ దుండ్ర నీలమ్మారాజయ్య, మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య, ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, గొల్లపల్లి సర్పంచ్ మల్లెత్తుల అంజ య్యతో పాటు పలు గ్రామాల పాలకవర్గాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించి వీడ్కోలు పలికారు. హుజూరాబాద్ మండలంలోని తుమ్మనపల్లి సర్పంచ్ గూడూరి ప్రతాప్‌రెడ్డి, వార్డు సభ్యులను గ్రామస్తులు, పంచాయతీ కార్య దర్శి సుష్మ సత్కరించారు. రామడుగు మండలం గుండి సర్పంచ్ గుండి మాన స-ప్రవీణ్ దంపతులను గ్రామ పంచాయతీ ఆవరణలో పాలకవర్గ సభ్యులు, సిబ్బంది సన్మానించారు. ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్, వార్డు సభ్యులు సిలువేరి రిషిత, మేడి మహేశ్, పారునంది అంజమ్మ, కొమురయ్య, ఉత్కం రాజమల్లయ్య, మానుపాటి పద్మ, రజిత, ప్రవీణ్, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ అభివృద్ధిని అడ్డుకుంటున్న 'బండి'

కార్పొరేషన్, జనవరి 31: కరీంనగర్‌లోని ప్రధాన కూరగాయల మార్కెట్‌లో అభివృద్ధి పనులు చేపట్టకుండా ఎంపీ బండి సంజయ్ అడ్డుకుంటున్నారని మాజీ మేయర్ రవీందర్‌సింగ్ ఆరోపించారు. మార్కెట్ అభివృద్ధి కోసం స్మార్ట్ సిటీ నిధులు రూ.13 కోట్లు కేటాయిస్తే వాటిని రద్దు చేశారని విమర్శించారు. నగరంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను మేయర్‌గా ఉన్నప్పుడు మార్కెట్ అభివృద్ధి కోసం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రూ.13 కోట్లతో ప్రతిపాదనలు చేశామన్నారు. అయితే, ఈ పనులను మున్సిపల్ అధికా రులు రద్దు చేశారని పేర్కొన్నారు. ఈ విషయం స్మార్ట్‌సిటీ సలహా కమిటీ చైర్మన్, ఎంపీ బండి సంజయ్‌కు తెలియకుండా జరుగదన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ కంటే ముందుగానే స్మార్ట్‌సిటీ కింద నిధులు కేటాయించేలా కృషి చేయా లని డిమాండ్ చేశారు. లేకుంటే మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులతో కలిసి బండి సంజయ్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు హరిప్ర సాద్, తిరుపతి, మహేశ్‌కుమార్, తుల భాస్కర్, మటన్, కూరగాయల, ఫిష్ మార్కెట్ల అధ్యక్షుడు అల్తాఫ్, రవీందర్, వెంకన్న, రజినీకాంత్, కిరణ్ పాల్గొన్నారు.

'దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీ'

తెలంగాణచౌక్, జనవరి 31: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసు దేవరెడ్డి ఆరోపించారు. నగరంలోని పార్టీ కార్యాలయం (ముకుందలాల్ మిశ్రా భవనం)లో జిల్లా ఉపాధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహిం చిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ నాయకులు సత్యం, శ్రీనివాస్, బీమాసాహెబ్, సంపత్, సురేశ్ పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

కార్పొరేషన్, జనవరి 31: కరీంనగర్ బల్దియా కార్యాలయ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పూలే యునైటెడ్ ఫ్రంట్ నాయకులు బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో బీసీ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, మేకల చంద్ర శేఖర్ యాదవ్, శ్రీరాముల మున్నా, తుల భాస్కర్‌రావు, కొత్త అనిల్‌కుమార్, వినయ్ కుమార్, మెతుకు రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, జనవరి 31: నగరంలోని బద్ధం ఎల్లారెడ్డి భవనంలో ఈనెల 6న నిర్వహించే ఆల్ ట్రేడ్ యూనియన్ల సదస్సును విజయవంతం చేయాలని సీఐ టీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ కోరారు. నగరంలోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ట్రేడ్ యూనియన్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

నేడు జేఎల్ఎం అభ్యర్థులకు పోల్ క్లైంబింగ్ పరీక్ష

ముకరంపుర, జనవరి 31: జూనియర్ లైన్‌మెన్ల నియామక ప్రక్రియలో భాగంగా గురువారం స్తంభం ఎక్కే పరీక్ష (పోల్ క్లైంబింగ్)తో పాటు సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించనున్నట్లు ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని సర్కిల్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

అవగాహన సదస్సు

విద్యానగర్, జనవరి 31: కరీంనగర్‌లోని ఐఎంఏ హాల్‌లో రైజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, రైజ్ ఆఫ్ ఇండియా తెలంగాణ ఇన్‌చార్జి డాక్టర్ నాగేశ్వర్ ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

గంగాధర, జనవరి 31 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచు కుని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సికింద్రాబాద్‌కు చెందిన ఎన్ఆర్ఐ(యూఎస్ఏ) కోటేశ్వర్‌బాబు, వివేకానంద పాఠశాల కరస్పాం డెంట్ పర్రెం లక్ష్మారెడ్డి సూచించారు. నారాయణపూర్ గ్రామ పంచా యతీ పరిధిలోని ఇస్తారిపల్లికి చెందిన శైలజ, అంజలి తల్లిదండ్రులను కోల్పోగా, వారిని ఎన్ఆర్ఐ కోటేశ్వర్‌బాబు అక్కున చేర్చుకుని చదివిం చడంతో పాటు, ఆర్థిక అవసరాలు తీర్చుతున్నారు. కాగా, బుధవారం కోటేశ్వర్‌బాబును గంగాధర లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించి అభినందించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయనతోపాటు లక్ష్మారెడ్డి మాట్లాడారు. ఇక్కడ క్లబ్ సభ్యులు నర్సింగరావు, శ్రవణ్, విజేందర్‌రెడ్డి, శంకరయ్య, సమ్మయ్య, మల్లేశం, రాజు తదితరులున్నారు.

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు: ఎమ్మెల్యే

గన్నేరువరం, జనవరి31: పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశ ప్రగతి మెరుగుపడుతుందని మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మాదాపూర్‌లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని పలువురు నాయకులతో కలిసి ప్రారం భించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంపత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

పొల్కమ్మ చెరువు పరిశీలించిన అధికారులు

చిగురుమామిడి, జనవరి 31: సీతారాంపూర్‌లోని పొల్కమ్మ చెరు వును ఇరిగేషన్ అధికారులు బుధవారం పరిశీలించారు. చెరువులోకి నీరు చేరేలా మిడ్ మానేరు కాలువకు ఫీడర్ చానల్ ఏర్పాటు చేయాలని ఇటీ వల మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామస్తులు వినతి పత్రం ఇచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు ఇరిగేషన్ డీఈ మధుసూదన్, ఎంపీడీవో నర్సయ్య, ఏఈ అజిత్ చెరువును పరిశీలించి, సర్వే చేశారు. అనుకూల మైన ప్రదేశంలో కాలువకు ఫీడర్ చానల్ ఏర్పాటు చేసేలా జిల్లా అధికా రులకు నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు.

జాతీయ పోటీలకు మొగిలిపాలెం విద్యార్థిని

తిమ్మాపూర్ రూరల్, జనవరి31: మొగిలిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని అపూర్వ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను హెచ్ఎం నరసింహారెడ్డి, ఉపాధ్యాయులతో పాటు సర్పంచ్ సుస్మితారెడ్డి, ఎంపీటీసీ తిలక్ ప్రియారెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

జాతీయ చిత్రలేఖన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి, జనవరి 31: మండలకేంద్రంలోని జడ్పీ బాలికల పాఠ శాలకు చెందిన 24 మంది విద్యార్థులు జాతీయ చిత్రలేఖన పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. 10 బంగారు పతకాలు, తొమ్మిది రజత పత కాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ బుధవారం తెలి పారు. అలాగే 20 మంది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు వారిని ప్రోత్సహించిన మాస్టర్ గోపీని ప్రధానోపాధ్యాయుడు అభినందించారు.

మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

కోర్టుచౌరస్తా, జనవరి 31: సహజీవనం చేస్తున్న మహిళను కర్రతో కొట్టి ఆమె మృతికి కారకుడైన వ్యక్తికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ కరీంనగర్ ప్రత్యేక ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి లక్ష్మీ కుమారి బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రం బక్కర్ గ్రామానికి చెందిన రామ్ కాళీ (26)కి పెళ్లయి ఇద్దరు సంతానం ఉన్నారు. అదే గ్రామానికి చెందిన టెక్కం శ్యామ్ రాజ్ అనే యువకుడితో ఆమె వివాహేతర సంబంధం పెట్టుకోగా, విషయం తెలిసిన భర్త విడాకులు తీసుకున్నాడు. తన ఇద్దరు పిల్లల్ని తల్లి దగ్గర వది లిన రామ్ కాళీ బతుకు దెరువు కోసం శ్యామ్ రాజుతో కలిసి కరీంనగ ర్‌కు వచ్చింది. అల్లుసూర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ ఓ మేస్త్రీ వద్దకు కూలి పనికి వెళ్లారు. 2022 నవంబర్ ఒకటిన డబ్బుల విషయమై ఇద్దరి మధ్య మొదలైన గొడవ తీవ్ర స్థాయికి చేరింది. ఈ క్రమంలో శ్యామ్ రాజ్ కర్రతో రామ్ కాళీని తలపై కొట్టగా తీవ్ర గాయాలై మృతిచెందింది. ఈ ఘటనపై ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి కేసు నమోదు చేయగా సీఐ శశి ధర్‌రెడ్డి దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ జూలూరు శ్రీరాములు కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి.. నిందితుడు శ్యామ్ రాజుకు జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

యూనిటీ కప్ క్రికెట్ విజేత కరీంనగర్ జట్టు

కొత్తపల్లి, జనవరి 31: నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో కరీంన గర్ క్రికెట్ క్లబ్, సుఫా క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో 15 రోజులుగా జరుగుతున్న యూనిటీ కప్ క్రికెట్ లీగ్ సీజన్-1 చాంపియన్ ట్రోఫీ పోటీలు బుధవారంతో ముగిసాయి. యూనిటీ కప్ సీజన్ చాంపియ న్‌గా కరీంనగర్ క్రికెట్ క్లబ్, రన్నరప్‌గా ఆసం ఎలెవన్ కరీంనగర్ జట్టు నిలిచింది. ముఖ్య అతిథిగా కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు హాజరై విజేతలకు ట్రోఫీలు, చెక్కులు, మెడల్స్ ప్రదానం చేశారు. డీవైఎస్‌వో కీర్తి రాజవీరు, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్య దర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, వన్ టౌన్ సీఐ సరిలాల్ పాల్గొన్నారు.

డైట్‌లో పద్య కార్యశాల

తిమ్మాపూర్ రూరల్, జనవరి 31 : ఎల్ ఎండీ కాలనీలో గల జిల్లా విద్యా శిక్షణ సంస్థలో బుధవారం ఒకరోజు పద్య కార్య శాల నిర్వహించారు. ప్రముఖ కవి సాహితీ రత్న డాక్టర్ గండ్ర లక్ష్మణరావు ముఖ్యఅతి థిగా హాజరై మాట్లాడుతూ, పద్యం సాంస్కృ తిక వారసత్వాన్ని, జాతి జీవనాన్ని భావి తరాలకు అందిస్తుందన్నారు. పద్యం లయ, నాడి, నడకను పట్టుకున్నట్లయితే పద్య రచన చాలా తేలికవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆ